మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

ఆదివారం SUNDAY 17.3.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16 + 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 262 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

ఆదివారం, సూర్యోదయం: 6-22, సూర్యాస్తమయం: 6-26. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి రాత్రి 9-45 వరకు. నక్షత్రం: మృగశిర సాయంత్రం 4-47 వరకు. వర్జ్యం: రాత్రి 1-41 నుంచి రాత్రి 3-23 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-55 నుంచి పగలు 6-25 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-49 నుంచి సాయంత్రం 5-37 వరకు. అమృతకాలం: ఉదయం 7-43 నుంచి ఉదయం 9-22 వరకు. ఉత్తరాభాద్ర కార్తె రాత్రి 8-54 గంటలకు.



గ్రూప్ -1కు 4.03 లక్షల దరఖాస్తులు › 8

# సార్వత్రిక సమరభేరి

**లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల.. 18న నోటిఫికేషన్**

**తెలంగాణ, ఏపీలో మే 13న పోలింగ్.. జూన్ 4న కౌంటింగ్**

**దేశవ్యాప్తంగా 7 దశల్లో ఎన్నికలు.. 44 రోజులపాటు ప్రక్రియ**

**ఆంధ్రప్రదేశ్, సిక్కిం, ఒడిశా, అరుణాచల్ అసెంబ్లీలకూ పోలింగ్**

**మన కంటోన్మెంట్ సహా 13 రాష్ట్రాల్లోని 26 స్థానాలకు బైపోల్స్**

**ఎన్నికల నగారా మోగడంతో అమల్లోకి వచ్చిన నిబంధనావళి**

**రాష్ట్రంలో 3.3 కోట్లమంది ఓటర్లు.. 35,356 పోలింగ్ కేంద్రాలు**

**1951 తర్వాత సుదీర్ఘ లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ఇదే : సీఈసీ**

న్యూఢిల్లీ, మార్చి 16: దేశంలో సార్వత్రిక ఎన్నికల సమరానికి నగారా మోగింది. లోక్‌సభతోపాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం శనివారం షెడ్యూల్ ప్రకటించింది. మొత్తం ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్ జరుగనున్నది. జూన్ 1న చివరి దశ ఎన్నికలు జరుగనున్నాయి. అదే నెల 4న కౌంటింగ్ నిర్వహించనున్నట్టు కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈసీ) రాజీవ్ కుమార్ మీడియా సమావేశంలో వెల్లడించారు. 13 రాష్ట్రాల్లోని 26 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలకూ ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభ ఎన్నికల నాలుగో దశలో భాగంగా మే 13న తెలంగాణలోని 17 స్థానాలకు ఒకేసారి ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం ఏడు దశల్లోనూ లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల జాబితాలో ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. మీడియా సమావేశంలో సీఈసీ రాజీవ్ కుమార్‌తోపాటు కొత్త కమిషనర్లుగా నియమితులైన జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు › 11వ పేజీలో



## రూ.50వేలు దాటితే రశీదు తప్పనిసరి!

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున సామాన్య ప్రజానీకం రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లేపక్షంలో తప్పనిసరిగా తమ వెంట ఆధారాలు తీసుకెళ్లాలి. ఆధారాలు లేకుంటే నగదును అధికారులు సీజ్ చేస్తారు.



సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సంబంధించి ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో నూతన ఎలక్షన్ కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్, జ్ఞానేశ్వర్‌కుమార్‌తో కలిసి సీఈసీ రాజీవ్‌కుమార్

## తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్

| | |
|---|---|
| నోటిఫికేషన్ విడుదల | ఏప్రిల్ 18 |
| నామినేషన్‌కు చివరితేదీ | ఏప్రిల్ 25 |
| నామినేషన్ల పరిశీలన | ఏప్రిల్ 26 |
| ఉపసంహరణకు చివరితేదీ | ఏప్రిల్ 29 |
| పోలింగ్ తేదీ | మే 13 |
| ఓట్ల లెక్కింపు | జూన్ 4 |

## రాష్ట్రంలో ఓటర్లు ఇలా..

రాష్ట్రంలో ఓటర్లు **3,30,21,735**

| పురుషులు | మహిళలు | థర్డ్ జెండర్ | దివ్యాంగ ఓటర్లు | ఎన్నారై ఓటర్లు |
|---|---|---|---|---|
| 1,64,31,777 | 1,65,87,221 | 2,737 | 5,28,405 | 3,401 |

## ఏపీ అసెంబ్లీ ఎన్నికలు మే 13న

అమరావతి, మార్చి 16: లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా ఎన్నికల నగారా మోగింది. ఏపీ అసెంబ్లీకి పార్లమెంట్ ఎన్నికల నాలుగో విడత జరిగే మే 13న ఒకే దశలో ఎన్నికలు జరుగనున్నాయి. ఆ రోజున రాష్ట్రంలోని 25 లోక్‌సభ సీట్లతో సహా 175 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు ఉంటాయి. ఏపీలో ప్రధానంగా అధికార వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ, విపక్ష టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి మధ్య పోటీ › 11వ పేజీలో



## ఏపీ భవన్ విభజనలో తెలంగాణకు అన్యాయం

రాష్ట్రానికి 2 ముక్కలుగా 8 ఎకరాలు

ఏపీకి 11 ఎకరాలు కేటాయింపు

కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ

'హైదరాబాద్ హౌస్' త్యాగం చేసినా రాష్ట్రానికి దక్కని ఫలితం › 10



## మరో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

జనగామ జిల్లా దేవరుప్పులలో ఘటన

మృతుడు నరేశ్ యూత్ కాంగ్రెస్ కార్యకర్త › 9



## దేశంలో ఓటర్లు 97.8 కోట్లు

దేశవ్యాప్తంగా పోలింగ్ స్టేషన్లు **10.5 లక్షలు**

పోలింగ్ సిబ్బంది **1.5 కోట్ల మంది**

ఈవీఎంలు **55 లక్షలు**

ఎన్నికల భద్రతకు మోహరించనున్న సాయుధ పోలీస్ బలగాలు **3.4 లక్షల మంది**





- మొత్తం ఓటర్లు : 97.8 కోట్లు
- పురుషులు : 49.72 కోట్లు
- మహిళలు: 47.1 కోట్లు
- ట్రాన్స్‌జెండర్లు : 48 వేలు
- మొదటిసారి ఓటు హక్కు పొందిన వారు: 1.82 కోట్లు
- 85 ఏండ్లు పైబడినవారు: 82 లక్షలు







